
TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక:63 | 25 శుక్రవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్ రావు

● తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు



తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేసిన పీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై ఆధారాలతో క్రిమినల్ పరువు నష్టం పిటిషన్ దాఖ లు చేయగా, కోర్టు విచారణకు స్వీక రించిందని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు తెలిపారు.



అక్టోబరు 2న యూపీఐ చెల్లింపులు బంద్..

-యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ ఛార్జీలకు వ్యతిరేకంగా వ్యాపారుల నిరసన

-అక్టోబర్ 2న 'నో యూపీఐ డే' పాటించాలని వ్యాపార సంఘాల పిలుపు

-రూ.2,000 దాటిన లావాదేవీలపై 0.4 శాతం రుసుమును విధించనున్న ప్రభుత్వం

-కొత్త నిబంధనలు వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

2 లో

పనీర్ పేరుతో మోసం ఇక కుదరదు.. దేశవ్యాప్తంగా నిషేధానికి

ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదన



●అనలాగ్ పనీర్‌పై దేశవ్యాప్తంగా నిషేధానికి ప్రతిపాదన
●ఎఫ్ఎస్ఎస్ఏఐ ముసాయిదా నిబంధనలు విడుదల
●పనీర్ పేరుతో వినియోగదారులను తప్పుదోవ పట్టించకుండా చర్య
●'అనలాగ్' ఉత్పత్తులకు పనీర్ పేరు తొలగింపు
●'ముసాయిదాపై 60 రోజుల పాటు అభిప్రాయాల స్వీకరణ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లోగా రిజైన్ చేయాలి



పెరుగుతున్న ముడిచమురు ధరల ఎఫెక్ట్..

భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు..!



డిమాండ్..!

● ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రెస్ మీట్
● మోదీ, అమిత్ షాలు 'ఓట్ల దొంగతనం' చేస్తున్నారని సంచలన ఆరోపణ
● సీఈసీ వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారాలని డిమాండ్
● ఈసీలో అంతర్గత విభేదాల వార్తల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
● ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఒక "దేశద్రోహి" అని, ఆయన దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తు న్నారని ఆరోపిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...

సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి

● ట్రంప్ నిషేధాన్ని రద్దు చేసిన అమెరికా న్యాయమూర్తి
● ఈ నిషేధం రాజ్యంగ విరుద్ధమన్న ఫెడరల్ కోర్టు జడ్జి
● వెంటనే పాసులు పునరుద్ధరించాలని ఆదేశం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థల జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశాన్ని నిషేధించిన నిర్ణయాన్ని ఫెడరల్ న్యాయమూర్తి తిప్పికొట్టారు. ఈ నిషేధం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే ప్రెస్ పాసులు పునరుద్ధరించాలని ఆదేశించారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి టిమ్ కెల్లీ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 18న ట్రంప్ ప్రకటించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈ మూడు సం స్థలు దాఖలు చేసిన దావాలో ఈ తీర్పు వెలువడింది.



ఎన్నికల సంఘం యాప్‌పై మరోసారి వివాదం..

ఓటు హక్కులు హరించివేస్తున్నారని శశి థరూర్ ఫైర్



● ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ECIచీవ్ సాఫ్ట్‌వేర్‌పై వివాదం
● పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేరిక అన్నీ ఎన్నికల ప్రధాన కమిషనర్ స్థాయిలోనే జరుగుతున్నాయని ఆరోపణలు
● పౌరుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయన్న శశి థరూర్

ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ECIచీవ్ సాఫ్ట్‌వేర్‌పై మళ్లీ తీవ్ర వివాదం చెలరేగింది. కొత్త ఓటర్ల చేరిక, పేర్ల తొలగింపు వంటి నిర్ణయాలు ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్థాయిలోనే జరుగుతున్నాయని, మిగతా ఇద్దరు కమిషనర్లకు సమాచారం కూడా అందడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆ సాఫ్ట్‌వేర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గోవాలో జరిగిన ఘటనే ఈ వివాదానికి కారణం.

...మిగతా 2 లో...



రాష్ట్రంలో 3 రోజులుభారీ వర్షాలు.. తీరం వైపు

తీవ్ర వాయుగుండం

● నేటి అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణంవైపు తీరం దాటే చాన్స్
● పలు రాష్ట్రాల్లో నైరుతి నిష్క్రమణ

పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నదని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గోపాల్‌పురం-కళింగ పట్టణానికి సమీపంలో తీవ్ర వాయుగుండంగా బలపడి బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణ తీరాన్ని దాటే అవకాశంవరణ సమాచారం సేకరించండి మంగళవారం రాత్రి నుంచి రాష్ట్రంలోని ఉమఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నట్టు చెప్పారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశమున్నట్టు పేర్కొన్నారు. ఇక ఈనెల 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులున్నాయని అధికారులు అంచనా వేశారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు వానలు కురువొచ్చని అంచనా వేస్తున్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే

నిరంకుశంగా మారుతున్నది



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం తీరు దాదాపు నియంతృత్వ ధోరణిలోకి వెళు న్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారం చూడండి ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఎన్నికల సంఘం పనితీరును సరిదిద్దాల్సిన అవ్సొన్నారు.ఓటర్ల నమోదు, తొలగింపు, మా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఉన్న సంస్థ పునాదులే బలహీన్పడు ఆ కుమ్మక్కులోకి ఎన్నికల సంఘం కూడా చేరుతున్నట్టుగా కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు.ప్రపంచ పటాలు పరిశీలించండి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ న్యాయస్థానాల్లోనూ, ప్రజల మధ్యనూ పోరాడుతుందని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా తొలగించిన ప్రతి ఓటును తిరిగి చేర్పిస్తామని ప్రకటించారు. చివరగా ఆయన తన రాజకీయ సందేశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ తెలంగాణలో ఒకే ఒక్క 'సార్' ఉన్నారు. అది కేసీఆర్ సార్. ప్రజలకు ఆయనపై ఉన్న ప్రేమను ఏ 'ఎస్ఐఆర్' కూడా ఓడించలేదు' అని అన్నారు.

ఆ వినాశ సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేయాలి

ఎంపీ శశిథరూర్ పిలుపు..!



కొత్త ఓటర్ల ను చేర్చడం, అప్పటికే ఉన్న ఓటర్ల పేర్లను తొలగించడం వంటి విషయాలు ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్ల కు తెలియకుండా జరిగినట్టు వస్తున్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. దాంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పిలుపునిచ్చారు.ఇటీవల గోవాలో సర్ సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలే థరూర్ స్పందనకు కారణంగా తెలుస్తోంది. ఆ రాష్ట్రంలో కొందరు ఓటర్ల విషయంలో వైరుధ్యాలను డేటాబేస్ గుర్తించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం అందులోని 97 మంది తుది ఓటరు జాబితాలో చేర్పునకు అర్హులేనని ఓటరు నమోదు అధికారులు గుర్తించారు. అయితే వారి పేర్లను ఓటరు జాబితాలో పునరుద్ధరించేందుకు వారికి ఆప్షన్ అందుబాటులో లేదు. దాంతో రోల్‌బ్యాక్ ఆప్షన్ కోసం గోవా ప్రధాన ఎన్నికల అధికారి ఈసీకి విన్నవించాల్సి వచ్చింది.

TGTEL/26/A5513
వార్తదీపిక

జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి.. తక్షణమే దిగిపోవాలి: రాహుల్ గాంధీ డిమాండ్..!

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ప్రమేయంతో దేశంలో 'ఓట్ల దొంగతనం' (జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్ ను ఆయన 'పరిరక్షకులే' కాపాడుతున్నారని మండిపడ్డారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ మౌనంగా ఉండదని హెచ్చరించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించి గత 10 నెలల్లో ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినా, వాటిని సీఈసీ పట్టించుకోలేదని వచ్చిన మీడియా కథనాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఎన్నికల సంఘంలో ఈ అంతర్గత విభేదాలే తన ఆరోపణలకు బలమైన ఆధారమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "అబ్‌కీ బార్ 400 పార్" అని, దశాబ్దాల పాటు అధికారంలో ఉంటామని మోదీ, అమిత్ షాలు గతంలో ఎంతో ధీమాగా చెప్పారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత సర్వసాధారణమని, అలాంటిది బీజేపీకి మాత్రం ఎలా వర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. "1971 యుద్ధంలో దేశానికి ఘన విజయం అందించిన ఇందిరా గాంధీ వంటి నేత కూడా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా వ్యతిరేక పవనాలు ఉన్నా, అవి అకస్మాత్తుగా ఎలా మాయమయ్యాయి?" అని రాహుల్ నిలదీశారు. దీనికి కారణం 'ఓట్ల దొంగతనం' జరగడమేనని తమ పార్టీ ఒక నిర్ధారణకు వచ్చిందని ఆయన అన్నారు."ఓట్లను దొంగిలిస్తే రాజ్యాంగానికి పునాదులే ఉండవు. దొంగిలించబడిన ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు చేసే చట్టాలు కూడా చట్టవిరుద్ధమే అవుతాయి. దీనిని 'చట్టాల దొంగతనం' అంటారు. దాని ఫలితంగా సంస్థాగత మార్పులు కూడా అక్రమమే అవుతాయి" అని రాహుల్ వివరించారు. ఈ ప్రక్రియకు బాధ్యులైన మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను దేశద్రోహులుగా అభివర్ణించారు. గతంలో జరిగిన లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దీనిపై మోదీ, షాలపై భవిష్యత్తులో తప్పకుండా విచారణ జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ, "మీరు చేసింది దేశద్రోహంతో సమానం. ఇది రాజ్యాంగంపై, దేశ చట్టాలపై జరిగిన దాడి. ఓటును కాపాడాల్సిన మీరే ఇలా చేశారు. ఇప్పటికైనా రాజీనామా చేసి, దేశ ప్రయోజనాల దృష్ట్యా అప్రూవర్‌గా మారండి" అని హితవు పలికారు. నిజాయతీగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఇద్దరు కమిషనర్లను ఆయన అభినందించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, దీనిని నిరూపించడానికి తమ వద్ద తగినంత సమాచారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కుట్రకు బాధ్యులైన వారికి ఏదో ఒక రోజు తప్పకుండా శిక్ష పడుతుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు.కాగా, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం గతంలోనే స్పందించింది. కమిషనర్ల మధ్య చర్చలు, అభిప్రాయ భేదాలు పరిపాలనలో సాధారణ ప్రక్రియ అని, తుది నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. అయినప్పటికీ, రాహుల్ చేసిన తాజా ఆరోపణలతో ఈ వివాదం మరింత ముదిరినట్టయింది.

145 కి.మీ రేంజ్‌తో హోండా క్యూసీ3 ఎలక్ట్రిక్ స్కూటర్.. ధర, ఫీచర్లు ఇవే!

భారత మార్కెట్లోకి హోండా కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదల

రూ. 1.35 లక్షలుగా ప్రారంభ ధర నిర్ణయం

సింగిల్ చార్జ్‌తో 145 కిలోమీటర్ల రేంజ్ అందిస్తున్నట్లు వెల్లడి

కుటుంబాలు, పట్టణ ప్రయాణికులే లక్ష్యంగా తయారీ

తొలి దశలో ఢిల్లీ సహా ఐదు నగరాల్లో విక్రయాలు

ప్రముఖ వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా భారత ఎలక్ట్రిక్ వాహన మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకునే దిశగా మరో ముందడుగు వేసింది. తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, సరికొత్త 'హోండా క్యూసీ3' ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ. 1.35 లక్షలుగా (ఎక్స్-షోరూం) నిర్ణయించింది. హోండా నుంచి వస్తున్న మూడో ఎలక్ట్రిక్ స్కూటర్ ఇది. గతంలో యాక్టివా ఇ, క్యూసీ1 మోడళ్లను సంస్థ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఈ స్కూటర్ ప్రధానంగా రోజువారీ పట్టణ ప్రయాణాలు చేసేవారిని, కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. సింగిల్ చార్జ్‌పై 145 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుందని కంపెనీ ప్రకటించింది. ఇది హోండా యాక్టివా ఇ (102 కి.మీ) రేంజ్‌తో పోలిస్తే చాలా ఎక్కువ. ఇందులో 3.0 బ్యాటరీ ప్యాక్‌ను అమర్చారు. కేవలం 2 గంటల 40 నిమిషాల్లో 0 నుంచి 80 శాతం వరకు చార్జ్ అవుతుందని, పూర్తిగా



చార్జ్ కావడానికి సుమారు 4 గంటల సమయం పడుతుందని హోండా తెలిపింది.హోండా క్యూసీ3 స్కూటర్‌లో అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. హోండా రోడ్‌సింక్ యాప్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్ సదుపాయంతో కూడిన 5-అంగుళాల డిస్‌ప్లే, స్మార్ట్ కీ వంటివి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. సీటు కింద 32 లీటర్ల విశాలమైన స్టోరేజ్ స్పేస్ ఇవ్వడం మరో ప్రత్యేకత.తొలి దశలో ఢిల్లీ, ఆగ్రా, కటక్, సూరత్, కొల్లం నగరాల్లో ఈ స్కూటర్ అందుబాటులో ఉంటుంది. దశలవారీగా దేశవ్యాప్తంగా విక్రయాలను విస్తరిస్తామని కంపెనీ పేర్కొంది. మ్యాట్ ఫొటాన్ గ్రే మెటాలిక్, పెరల్ ప్రిషియస్ వైట్, పెరల్ షలో బ్లూ, పెరల్ సైరన్ బ్లూ అనే నాలుగు ఆకర్షణీయమైన రంగుల్లో ఇది లభిస్తుంది. ఈ ఏడాది జులైలోనే ఈ స్కూటర్‌ను కంపెనీ ప్రదర్శనకు ఉంచింది.

సీఎం విజయ్ లండన్ పర్యటన.. 'రుతుస్రావం' ప్రచారాన్ని ఖండించిన మంత్రి కీర్తన

సీఎం లండన్ పర్యటనకు మంత్రి కీర్తన గైర్హాజరుపై వివాదం

శస్త్రచికిత్స కారణంగానే పర్యటనకు దూరంగా ఉన్నట్లు వెల్లడి

తన ఆరోగ్యం వ్యక్తిగత విషయమని, ఊహాగానాలు తగవని హితవు

మహిళల ఆరోగ్యంపై చౌకబారు విమర్శలను ఖండించిన టీవీకే నేతలు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ లండన్ పర్యటనకు తాను గైర్హాజరు కావడంపై చెలరేగిన వివాదంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎస్. కీర్తన స్పష్టత ఇచ్చారు. ఒక చిన్న వైద్య ప్రక్రియ కారణంగానే తాను పర్యటనకు దూరంగా ఉన్నానని, ఆరోగ్యం అనేది పూర్తిగా వ్యక్తిగత విషయమని ఆమె తేల్చిచెప్పారు.సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు సీఎం విజయ్ లండన్‌లో పెట్టుబడుల ఆకర్షణ కోసం పర్యటించారు. ఈ పర్యటనకు మంత్రి కీర్తన వెళ్లకపోవడం చర్చనీయాంశమైంది. కీర్తన నాలుగు రోజులుగా అనారోగ్యంతో ఉన్నారని మరో మంత్రి ఆధవ్ అర్జున చెప్పగా, డీఎంకే సానుభూతిపరురాలైన విమర్శకురాలు వైష్ణవి ఆ వ్యాఖ్యలను రుతుస్రావంతో ముడిపెడుతూ ప్రశ్నించారు. ఇది సహజ శారీరక ప్రక్రియ అయితే, దానిని ఒక కారణంగా ఎందుకు చెప్పాలని ఆమె అనడం లైంగిక వివక్ష ఆరోపణలకు దారితీసింది.ఈ వివాదంపై మంత్రి కీర్తన స్వయంగా వివరణ ఇచ్చారు. గతంలో



అయిన గాయం కారణంగా అమర్చిన మెడికల్ ఇంప్లాంట్‌తో అసౌకర్యం కలగడంతో, దానిని సర్జరీ ద్వారా తొలగించాలని వైద్యులు సూచించారని తెలిపారు. అయితే, సెప్టెంబర్ 9న హెచ్‌డీ హ్యుందాయ్‌తో కీలక సమావేశం ఉండటంతో సర్జరీని వాయిదా వేసుకున్నానని, ఆ తర్వాత సర్జరీ జరిగిందని, వైద్యులు విశ్రాంతి సూచించారని వెల్లడించారు. ఈ సమయంలోనే లండన్ పర్యటన ఏర్పాట్లను దూరం నుంచే పర్యవేక్షించానని, తన గైర్హాజరుకు వేరే కారణం లేదని స్పష్టం చేశారు. ఆమెకు కాలర్‌బోన్ సర్జరీ జరిగిందని సహచర ఎమ్మెల్యే కనిమొళి సంతోష్ కూడా ధ్రువీకరించారు."ఒక వ్యక్తి ఆరోగ్యం వ్యక్తిగత విషయం కాబట్టే నేను ఈ విషయాన్ని ముందుగా వెల్లడించలేదు. ప్రజా జీవితంలో ఉన్నవారి పనితీరును విశ్లేషించాలి కానీ, వారి ఆరోగ్యంపై ఊహాగానాలు చేయడం సరికాదు. మహిళలు తమ వ్యక్తిగత గోప్యత, గౌరవం మధ్య ఎంచుకోవాల్సిన పరిస్థితి రాకూడదు" అని కీర్తన తన ప్రకటనలో పేర్కొన్నారు.మహిళా మంత్రి గైర్హాజరును అనారోగ్యం లేదా ఇతర కారణాలతో చూడకుండా, కేవలం జీవ సంబంధమైన అంశంతో ముడిపెట్టడాన్ని టీవీకే నేతలు "తిరోగమన ఆలోచనా ధోరణి"గా ఖండించారు. తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వివాదం చోటుచేసుకోవడం గమనార్హం.

సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి

మొదటిపేజీ తరువాయి

14 రోజుల పాటు నిషేధాన్ని అమలు చేయవద్దని, ప్రెస్ పాసులు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు.జాతీయ భద్రత కారణాలతో నిషేధం విధించినట్లు ప్రభుత్వం వాదించినా, దానికి ఆధారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ స్వయంగా ఈ మీడియా సంస్థలు 'అబద్దాలు, నెగిటివ్ రిపోర్టింగ్' చేస్తున్నాయని చెప్పి నిషేధించారని పేర్కొన్నారు. ఫస్ట్ అమెండ్‌మెంట్ కింద ప్రెస్ స్వేచ్ఛకు భంగం కలిగిందని, డ్యూ ప్రాసెస్ లేకుండా నిషేధం విధించారని జర్నలిస్టులు వాదించారు. ఈ న్యాయపోరాటం నవంబర్ 3న జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు వచ్చింది. ప్రెస్ ఫ్రీడమ్ సంస్థలు, అనేక మీడియా గ్రూపులు ఈ మూడు సంస్థలకు మద్దతు ప్రకటించాయి.

ఎన్నికల సంఘం యాప్‌పై మరోసారి వివాదం..

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) సమయంలో కొన్ని పేర్లపై సాఫ్ట్‌వేర్ అభ్యంతరాలు చూపింది. క్షేత్రస్థాయిలో సరిగ్గా పరిశీలించిన తర్వాత 97 మంది ఓటర్లు అర్హులేనని స్థానిక అధికారులు నిర్ధారించారు. కానీ వారి పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైన రోల్‌బ్యాక్ సౌకర్యం యాప్‌లో లేదు. దీంతో గోవా ప్రధాన ఎన్నికల అధికారి ఢిల్లీలోని ఎన్నికల సంఘానికి పదేపదే అభ్యర్థనలు పంపారు. అయినా అనుమతి రాకపోవడంతో ఆ పేర్లు జాబితాలోకి రాలేకపోయాయి. యాప్‌పై పూర్తి నియంత్రణ ఢిల్లీ వద్దే ఉందని సమాచారం. ఓటరు జాబితాలో పేరు లేకపోతే కేవలం ఓటు మాత్రమే కాదు... గోవా మెడిక్లెయిమ్ పథకం కింద డయాలసిస్, గుండె శస్త్రచికిత్స, అవయవ మార్పిడి, కీమోథెరపీ వంటి కీలక చికిత్సలకు కూడా అవకాశం దక్కదు. ఈ పథకం రాష్ట్ర ఓటర్లకే పరిమితం కావడంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారని థరూర్ ఆందోళన వ్యక్తం చేశారు.తన సోషల్ మీడియా పోస్టులో ఆయన "ఇది కేవలం రాజకీయ సమస్య కాదు. పౌరుల ప్రాథమిక హక్కులు, ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇలాంటి అమానుష వ్యవస్థను కొనసాగించకూడదు. ఎన్నికల సంఘం వెంటనే క్షమాపణ చెప్పి, ఈ సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేయాలి. జరిగిన నష్టాన్ని సరిదిద్దాలి" అని స్పష్టం చేశారు.

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

ఈ విషయంలో సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు కోర్టు అనుమతించిందని వెల్లడించారు. నాంపల్లి కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమపై ఈ తరహా నీచమైన నిందలు వేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లైనా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని అన్నారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను కూడా స్పీకర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటివని అభివర్ణించారు. లోక్‌సభలో రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించారని, అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరికీ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఫిరాయింపు నేతలు రాజీనామాలు చేసి ప్రజా తీర్పును కోరాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో బొగ్గు కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం: జగదీశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ప్రతినిధుల బృందంతో కలిసి ఆయన ఈరోజు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్లాంట్ అధికారులతో సమావేశమై విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడానికి గల సాంకేతిక, పరిపాలనాపరమైన కారణాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, ప్లాంట్లకు సక్రమంగా సరఫరా చేయకుండా దాదాపు 40 లక్షల టన్నుల బొగ్గును పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలోని పవర్ ప్లాంట్లకు బొగ్గు కొరత సృష్టించి, ప్రజలను ముఖ్యంగా రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏ విధంగానైతే 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిందో, అదే రీతిలో పవర్ ప్లాంట్లకు పూర్తిస్థాయిలో బొగ్గు సరఫరా చేసి నిరంతర విద్యుత్ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పనీర్ పేరుతో మోసం ఇక కుదరదు.. దేశవ్యాప్తంగా నిషేధానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదన

అనలాగ్ పనీర్‌పై దేశవ్యాప్తంగా నిషేధానికి ప్రతిపాదన ఎఫ్ఎస్ఎస్ఏఐ ముసాయిదా నిబంధనలు విడుదల పనీర్ పేరుతో వినియోగదారులను తప్పుదోవ పట్టించకుండా చర్య 'అనలాగ్' ఉత్పత్తులకు పనీర్ పేరు తొలగింపు ముసాయిదాపై 60 రోజుల పాటు అభిప్రాయాల స్వీకరణ పనీర్ పేరుతో విక్రయిస్తున్న నాన్-డెయిరీ ఉత్పత్తులపై కేంద్రం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా అనలాగ్ పనీర్ తయారీ, విక్రయాలను నిషేధించేలా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ప్రజల అభిప్రాయాల కోసం విడుదల చేసింది. ఎఫ్ఎస్ఎస్ఏఐ ముసాయిదా ప్రకారం.. పనీర్ స్వభావం, అందులో ఉపయోగించిన పదార్థాల విషయంలో వినియోగదారులు తప్పుదోవ పట్టకుండా ఈ మార్పులు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం 'అనలాగ్ ఇన్ డెయిరీ కాంటెక్ట్స్' కేటగిరీలో లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందిన ఉత్పత్తులు ఇకపై తమ పేరు, లేబుల్, మార్కెటింగ్‌లో 'పనీర్' అనే పదాన్ని ఉపయోగించకూడదు. ఈ నిబంధనలను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ప్రొహిబిషన్ అండ్ రెస్ట్రిక్షన్స్ ఆన్ సేల్స్) రెగ్యులేషన్స్‌లో చేర్చాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్ణయించింది. ముసాయిదాపై అభిప్రాయాలను 60 రోజుల వ్యవధిలో స్వీకరించనున్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పరిష్కరించాలి

బాధితులకు పరిహారం సకాలంలో అందించాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య





సంగారెడ్డి, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ పాయింట్ల అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల పరిష్కారంపై కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని చైర్మన్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో అధికారులు జాప్యం లేదా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, యూనిఫామ్స్, పుస్తకాలు, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాల మరమ్మతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న రైతు భరోసా, రైతు బీమా, పారిశుద్ధ్య కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్న చైర్మన్, బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో శాశ్వత అంగన్‌వాడీ భవనాలు లేని కేంద్రాలకు స్థలాలను గుర్తించి, భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. జిల్లాలో అట్రాసిటీ కేసుల్లో 109 మంది బాధితులకు జనవరి 2026 నుంచి ఆగస్టు 31 వరకు రూ. 1.70 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం చెల్లించేందుకు అవసరమైన రూ. 1.82 కోట్ల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను కమిషన్ చైర్మన్‌కు వివరించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోపు చార్జిషీట్లు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విరాళ దాతలకు ప్రసాదం పంపిణీ

తాండూర్ సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

తాండూర్ లో జరిగిన వినాయక చవితి ఉత్సవాలకు విరాళాలు భారీ చెందాలు అందించిన పెద్దలకు ప్రముఖులకు భక్తులకు హిందూ ఉత్సవ సమితి ప్రసాదాలు పంపిణీ చేసింది. సమితి ప్రధాన కార్యదర్శి బిర్కెట్ రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు తాండూరుకు చెందిన ప్రముఖులు వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సాయి పుత్రా డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ తో పాటు పలువురు పెద్దల నివాసలకు వెళ్లి ప్రసాదాలు పంపిణీ చేశారు. తాండూర్లో వినాయక చవితి ఉత్సవాలు నిమర్జనాలు బ్రహ్మాండంగా నిర్వహించడంలో దాతలు అందించిన సహకారం మరువలేనివని సమితి సభ్యులు కొనియాడారు. ఇందుకు మనస్ఫూర్తిగా సహకరించినట్లు ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు జరిగే ఉత్సవాలను హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అందరి సహకారంతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొట్లోళ్ల నర్సింలు, హిందూ సమితి గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అసిష్టాకర్ ఆశిష్,కోశాధికారి అంతారం కిరణ్, పర్యాద రామకృష్ణగారు, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చోరీకి టార్గెట్ సూపర్ మార్కెట్

గుర్తు తెలియని వ్యక్తులు చోరికి యత్నం

తాండూర్, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

తాళం వేసి ఉన్న సూపర్ మార్కెట్ టార్గెట్గా చేసుకొని గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన యాలాల్ మండల్ అంగనూరు రోడ్డు మార్గంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఉన్న శ్రీనివాస్ సూపర్ మార్కెట్లో జరిగింది. గురువారం ఉదయం ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ చోరీలో రూ. 1.25 లక్షలు అపహరణకు గురైనట్లు యజమాని తెలిపారు. సూపర్ మార్కెట్లోకి దొంగలు చోరబడ్డ దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పుటేజీని సేకరించారు కేసు నమోదు చేసి సీసీ కెమెరా దృశ్యాలను ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. లక్ష్మి నారాయణపూర్ చౌరస్తాలో రెండు నెలల క్రితం కూడా చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు తాజాగా మరోసారి ఘటన చోటు చేసుకోవడంతో వ్యాపారులు స్థానికులు అందువలన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళలో గస్తీ పెంచాలని పోలీసులను కోరుతున్నారు.



జోగిపేట--ఆందోల్ చెరువును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలన

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, లైటింగ్, క్రేన్‌లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

జిల్లా వ్యాప్తంగా వినాయక శోభాయాత్రలు, నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలోని వినాయక నిమజ్జనాలు జరగనున్న జోగిపేట--ఆందోల్ చెరువును సందర్శించిన జిల్లా ఎస్పీ, నిమజ్జనానికి సంబంధించి చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన లైటింగ్, క్రేన్‌లు, గజ ఈతగాళ్లను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. వినాయక శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, అలాగే నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులతో చర్చించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట జోగిపేట సీఐ అనిల్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ కిష్టారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, ఎంఆర్ఓ మధుసాగర్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం..!

హోంగార్డు శంకర్ రెడ్డి సేవలు అభినందనీయం

ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతున్న శంకర్ రెడ్డి హోమ్‌గార్డు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమని, ఉద్యోగ కాలంలో అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. శంకర్ రెడ్డి గత 23 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు ఉత్తమ సేవలను అందించారని, వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీసు శాఖ తరఫున శంకర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు డానియెల్, సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, హోమ్‌గార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణనాథుని శోభయాత్ర

ఉత్సహంగా చిన్నారుల ఆట పాట... భక్తుల కోలాటం

పట్నం మాణిక్యం, రవితేజ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం

సంగారెడ్డి, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

గణపతి బప్పా మోరియా అంటూ చిన్నారులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి గురువారం పసల్వాది గ్రామ ప్రజలు, భక్తులు, చిన్నారులు కలిసి వినాయకుని నిమజ్జన కార్యక్రమం పట్నం రవితేజ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పసల్వాది గ్రామంలో హనుమాన్ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుని శోభయాత్రలో చిన్నారుల ఆట పాటలతో, భక్తులు కోలాటం, భజనలు చేస్తూ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అడుగడుగునా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వినాయక నిమజ్జనం విద్యుత్ కాంతి ల మధ్య గంగారతి భజన సంకీర్తన మధ్య ఆటపాటలతో గ్రామస్తులు, చిన్నారులు బై బై గణేష్ అంటూ, గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్యను దర్శించుకున్నారు. పసల్వాది గ్రామంలో పట్నం మాణిక్యం, పట్నం రవితేజ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ కాంతుల మధ్య గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భరిత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి. వినాయక చవితి, హనుమాన్ జయంతి, శ్రీ రామనవమి వంటి పండుగల్లో విగ్రహ ప్రతిష్ఠ, భజనలు, సంకీర్తనలు, నిమజ్జనం నిర్వహించడం .ప్రతి మంగళవారం లేదా పండుగల సమయంలో హనుమాన్ చాలీసా, రామభజనలు, గంగారతి కార్యక్రమాలు. సామాజిక సేవ, అన్నదానం, పేద విద్యార్థులకు సహాయం గ్రామ శుభ్రత, వృక్షారోపణంవయోవృద్ధులు, అనాథలకు సహాయం యువతకు సంబంధించిన కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకులను సంఘటితం చేయడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.







TGTEL/26/A5513 వార్త దీపిక

అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

పట్టణంలోని గొల్లగూడెంలో లాడే మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఎమ్మెల్యేతో పాటు యువకులు, నాయకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింతా సాయినాథ్, లాడే బాలు, శ్రావణ్ రెడ్డి, వాజిత్, మోహన్ సింగ్ నాయక్, చింటూ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో వందేమాతరం 150 వ జయంతి

తాండూర్, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

వందేమాతరం 150వ జయంతి సందర్భంగా శుక్రవారం 11. గంటలకు తాండూరులోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ ఆచార్యులు, సమాజ బంధువులు, పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించాలని కోరారు. దేశభక్తి జాతీయ ఐక్యత భావాలను చాటే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధానాచార్యులు, ప్రబంధ కారిణి సభ్యులు విజ్ఞప్తి చేశారు.



రాచన్న స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

రూ.4,60,340 హుండీ ఆదాయం

కోహిర్, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

మండల పరిధిలోని బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ రాచన్న స్వామి దేవస్థానంలో గురువారం ఉదయం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. బొంతపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామబ్రహ్మచారి పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. శివరుద్రప్ప సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపులో స్వామివారి హుండీ ద్వారా రూ.4,60,340 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు కలిసి లెక్కించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయానంద్ పటేల్, రెనోవేషన్ కమిటీ సభ్యులు జగదీశ్వర్ స్వామి, బాపూజీ, రాజు, శ్రీపాల్, నర్సింలు, ప్రతాప్ రెడ్డి, గోపాల్, సరస్వతి, రమేష్, ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి, చెన్న వీరయ్య స్వామి, బిచ్చయ్య స్వామి, రఘు స్వామి, సిబ్బంది శివకుమార్, భుజంగం, విశ్వనాథం, ఆలయ భక్తులు పాల్గొన్నారు.



మట్టి గణనాథునికి ఘనంగా వీడ్కోలు





భక్తి, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత

ఈర్ల రాజు ముదిరాజ్

పటాన్ చెరు, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ గ్రామంలో అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో, శ్రీ విఘ్నేశ్వర యుజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా మట్టి గణనాథునికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు హాజరై గణనాథుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి, భక్తిశ్రద్ధలతో పూజించి, చివరకు మట్టిలోనే కలపడం ద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సందేశం ఇచ్చారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో పటేల్‌గూడ గ్రామ ప్రజలు, అమీన్‌పూర్ మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మట్టి గణనాథుడికి పంచామృతాలతోనే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. భక్తుల గణపతి నామస్మరణలు, జయజయధ్వానాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ అంటే కేవలం ఉత్సవం మాత్రమే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత కూడా. అందుకే మట్టి గణనాథుడితో పర్యావరణహితమైన గణేష్ ఉత్సవాలను నిర్వహించాం. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర యుజన సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సదాశివపేట, సెప్టెంబర్ 24, వార్త బిపీక న్యూస్ :

గురువారం నాడు సదాశివపేటలోని ఊబ చెరువును శుక్రవారం నాడు జరగబోయే వినాయక నిమజ్జన్న సందర్భంగా ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పరిశీలించారు. అధికారులకు నాయకులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని, ప్రజలకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

వార్త దీపిక న్యూస్ :

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ఈ జరుపుకుంటారు. అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ (ఫీఐపీ) 2009లో ఈ దినోత్సవాన్ని స్థాపించింది.ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో ఫార్మసిస్ట్‌ల కీలక పాత్రను గుర్తించడానికి ఈ రోజును పాటిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మసిస్ట్‌లు రోగులకు సురక్షితమైన, ప్రభావవంతమైన మందులను అందించడంలో, ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు.వ్యాధి నివారణ, ఆరోగ్య అవగాహన పెంపుదలలో కూడా ఫార్మసిస్ట్‌లు ముఖ్యమైన సహకారం అందిస్తారు.ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం రోజున, ఫార్మసిస్ట్‌లు ఆరోగ్య సంరక్షణ రంగంలో తమ కృషిని చాటుకోవడానికి, ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడానికి తమ నిబద్ధతను చాటడానికి సమావేశమవుతారు.



మంథనిలో ప్రశాంతమైన వాతావరణంలో గణేశుని నిమజ్జనం

-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చోరువతో ప్రత్యేక ఏర్పాట్లు

-నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంథని మున్సిపల్ చైర్మన్ పొడ్డాల శ్రీనివాస్

వార్త దీపిక న్యూస్ :

మంథని పట్టణంలోని గోదావరి నదిలో బుధవారం, గురువారం భారీగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించారు.వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పొడ్డాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చోరువతో నిమజ్జన కార్యక్రమానికి భారీగా భక్తులు, ప్రజలు తరలివచ్చిన నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వర్షం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.నిమజ్జనానికి వచ్చిన భక్తులు, ప్రజల కోసం వైద్య సహాయం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో వర్షంలో సైతం గణేశుని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా ముగిసిందని తెలిపారు.గురువారం కూడా గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా భక్తులు, ప్రజలు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలోమంథని ఆర్డీవో కనబోయిన సురేష్,మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, తాసిల్దార్ మహమ్మద్ ఆరీఫొద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. స్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సందీప్ కుమార్, గౌతమేశ్వర టెంపుల్ చైర్మన్ గుండా రాజు, పలువురు నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984